ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 జయశంకర్ భూపాలపల్లి
సోమవారం 24 మార్చి 2025

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:33 సోమవారం సాయంత్రం
సహర్: 4:54 మంగళవారం ఉదయం

కాయ్ రాజా కాయ్!

ఐపీఎల్ క్రికెట్ సీజన్ వేళ జోరుగా బెట్టింగ్స్

"బంతి బంతికీ ఉత్కంఠ..! మ్యాచ్ మ్యాచ్‌కీ టెన్షన్.. ఈ బాల్ ఫోర్ పోతుందా..? సిక్స్ పోతుందా..? బ్యాట్స్‌మెన్ ఔట్ అవుతాడా..?.. అలాగే ఫలానా బ్యాట్స్‌మెన్ సెంచరీ కొడతాడా..? లేక ఇన్ని పరుగులకే ఔట్ అవుతాడా?. ఈ మ్యాచ్‌లో ఏ జట్టు ఎన్ని పరుగులు చేస్తుంది..? ఏ జట్టు గెలుస్తుంది..?" లాంటి బెట్టింగ్‌లు ఉమ్మడి జిల్లాలో జోరుగా సాగనున్నాయి.

ఐపీఎల్ క్రికెట్ 18వ సీజన్ ప్రారంభం కావడంతో బెట్టింగ్ భూతం జడలు విప్పుతోంది. బుకీలు ఒళ్లు విదుల్చుతున్నారు. క్రికెట్ అభిమానులు, అమాయకులే లక్ష్యంగా వేలు, లక్షల్లో పందాలు కాస్తున్నారు. ఇందుకు ఇళ్లు, హోటళ్లనే కేంద్రాలుగా మరల్చుకుంటున్నారు. ఆన్‌లైన్‌ద్వారా, ఫోన్‌లలో బెట్టింగ్‌లకు తెరలేపుతున్నారు. కొన్నేళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ దందా జోరుగా సాగుతోంది. సులభంగా డబ్బులు సంపాదించుకోవచ్చనే భ్రమలో కొందరు అమాయకులు ఈ రొంపిలోకి దిగుతున్నారు. అప్పులు చేసి, నగలు, వస్తువులు తాకట్టు పెట్టి పందాలు కాస్తున్నారు. చివరికి డబ్బులు పోగొట్టుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆవేదనతో, అవమానంతో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇలా.. బెట్టింగ్ భూతానికి ఉమ్మడి జిల్లాలో ఎందరో బలవుతున్నారు. అరికట్టాల్సిన పోలీసులు దృష్టి సారించకపోవడంతో బెట్టింగ్ రాయుళ్ల దందా విచ్చలవిడిగా సాగుతోంది.

- హనుమకొండ (ఆంధ్రజ్యోతి)



- ఉమ్మడి వరంగల్ జిల్లాలో మళ్లీ మొదలైన దందా
- అద్దె ఇళ్లు, హోటళ్లే కేంద్రాలుగా రూ.లక్షల్లో బెట్టింగ్‌లు
- ఇతర రాష్ట్రాల నుంచి బుకింగ్‌లు
- ఏజెంట్లతో ద్వారా సాగుతున్న వైనం
- పల్లెలకు సైతం పాకిన బెట్టింగ్ జాఢ్యం
- అరెస్టైనా మళ్లీ దందాలకు పాల్పడుతున్న బుకీలు
- పోలీసుల నామమాత్రపు చర్యలతో సాగుతున్న బాగోతం

7



ప్రమాదంలో మృతి చెందిన ఒకే కుటుంబానికి చెందిన గడ్డం రవీందర్, రితిక, రేణుక (ఫైల్), విషమంగా రిషి ఆరోగ్యం

పండుగకు వచ్చి పరలోకానికి..

- ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, కారు
- ముగ్గురు మృతి, మరొకరి పరిస్థితి విషమం
- మరో ఎనిమిది మందికి గాయాలు
- మృతుల్లో భార్యాభర్తలు, కుమార్తె
- సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఘటన
- స్వగ్రామం కంఠాయపాలెంలో విషాదం

6



దేవన్నపేట పంప్‌హౌస్‌లో మోటార్లను పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి, తాటికొండ రాజయ్య, రాకేష్‌రెడ్డి

దేవాదుల ప్రాజెక్టు పనులపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

- ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎండిపోయిన పంటలు
- ఎకరానికి రూ.25వేల పరిహారం ఇవ్వాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్ నాయకులతో కలిసి దేవాదుల పంప్‌హౌస్ సందర్శన

6



ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ నాగేశ్వర్

మతం పేరిట జరుగుతున్న దౌర్జన్యాలను అడ్డుకోవాలి

- సమాఖ్య స్ఫూర్తిపై దాడి డీలిమిటేషన్
- ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్
- ఘనంగా ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ సమ్మేళనం
- పాల్గొన్న పూర్వ నాయకులు, ప్రముఖులు

6

రూల్స్ జానాత్తై!

నిబంధనలకు విరుద్ధంగా బొగ్గు రవాణా



- ఓవర్‌లోడ్‌తో టిప్పర్ల నిర్వహణ
- కోల్ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
- పట్టించుకోని సింగరేణి యాజమాన్యం
- చోద్యం చూస్తున్న రవాణా శాఖ

భూపాలపల్లిటౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): బొగ్గు రవాణాకు జిల్లా కేంద్రంలో అడ్డూ అదుపు లేకుండా పోయింది. నిబంధనలకు విరుద్ధంగా ఇది కొనసాగుతోంది. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం, అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. లారీలు, టిప్పర్ల ఓవర్‌లోడ్ వల్ల ప్రధాన రహదారి దెబ్బతింటోంది. వాహనాల నుంచి బొగ్గు పెళ్లలు కిందపడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదు.

బొగ్గు రవాణా ఎక్కడి నుంచి ఎక్కడికి అంటే..

భూపాలపల్లి ఏరియాలోని ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు-3 నుంచి వివిధ రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు, ఇతర కర్మాగారాలకు బొగ్గు రవాణా సాగుతోంది. భూపాలపల్లి నుంచి పరకాల మీదుగా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వే స్టేషన్‌కు బొగ్గును తరలిస్తుంటారు. ఇక్కడ డంప్ అయిన బొగ్గు ఇతర రాష్ట్రాలకు రవాణా అవుతుంది. ప్రతిరోజూ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు నుంచి ఉప్పల్‌కు సుమారు 100 వాహనాలు నడుస్తుంటాయి. ఒక్కో టిప్పర్ ద్వారా రెండు ట్రిప్పుల చొప్పున బొగ్గు రవాణా చేస్తుంటారు.

నిబంధనలు బేఖాతరు

భూపాలపల్లి ఏరియా నుంచి బొగ్గు రవాణా చేసేందుకు ఓ కాంట్రాక్టరు తక్కువ ధరకే టెండరు దక్కించుకున్నాడు. ఓసీ-3 నుంచి ఉప్పల్‌కు అతడు బొగ్గు రవాణా చేయాల్సి ఉంది. ఇది సుమారు 60 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే ఆ కాంట్రాక్టరు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా అధిక లోడుతో బొగ్గు రవాణా చేస్తున్నాడని తెలుస్తోంది. సాధారణంగా 14టైర్ల టిప్పర్‌లో 35 టన్నులు, 16 టైర్ల టిప్పర్‌లో 42 టన్నుల బొగ్గు వరకు తీసుకువెళ్లాల్సి ఉంది. కానీ ప్రస్తుతం 14 టైర్ల వాహనంలో 45 టన్నులు, 16 టైర్ల వాహనంలో 50 నుంచి 52 టన్నుల వరకు బొగ్గు రవాణా చేస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల రోడ్డు రవాణా శాఖ అధికారులు రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయడం గమనార్హం. అయితే... ఆర్థిక సంవత్సరం మాసాంతం కావడంతో సింగరేణి అధికారులు తమకు ఇచ్చిన టార్గెట్‌ను మార్చిలో రీచ్ కావడానికి కాంట్రాక్టర్లకు సహకరిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. దీంతో 8 నుంచి 10 టన్నుల బొగ్గును అదనంగా తీసుకెళ్తున్నట్టు తెలుస్తోంది. లారీకి ఒక్క టన్ను చొప్పున అదనంగా తీసుకెళ్లడానికి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఆ కాంట్రాక్టర్‌కు అవకాశమిస్తున్నట్టు సమాచారం.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

బొగ్గు అధికలోడుతో వెళ్తున్నట్లు మా దృష్టికి రాలేదు. అయినప్పటికీ ఇటీవల తనిఖీలు చేయగా రెండు టిప్పర్లలో అధిక లోడ్ ఉండడంతో కేసు నమోదు చేశాం. అలాగే ఇప్పుడు కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటాం. బాధ్యులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు.

- సమ్మనీ, రవాణా శాఖ జిల్లా అధికారి



ప్రమాదకరంగా బొగ్గులోడుతో వెళ్తున్న టిప్పర్

ప్రధాన రోడు

ఓవర్‌లోడ్‌తో టిప్పర్లు బొగ్గును రవాణా చేస్తుండటంపై ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఓవర్‌లోడ్ వాహనాల కారణగా భూపాలపల్లి, పరకాల ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. రైలు పట్టాలను పోల్చే విధంగా బీటీ పైకిలేచి ద్విచక్రవాహనాలకు అది ప్రమాదకరంగా మారింది. నిత్యం ఎంతోమంది పడిపోయి తీవ్రగాయాలపాలవుతున్నారు. అంతేకాదు.. ఓవర్‌లోడ్‌తో వెళ్లే టిప్పర్లు, లారీలపై టార్పాలీన్ కప్పినప్పటికీ అందులో నుంచి బొగ్గు పెళ్లలు కిందపడి వెనుక వైపు వచ్చే టూవీలర్, కార్లపై పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఏదైనా ఆకస్మత్తు గా ఎదురుగా వస్తే ఓవర్‌లోడ్‌తో ఉన్న టిప్పర్ ఆగా లంటే కొంత ఇబ్బందేనని అంటున్నారు.

ఒక్క ఓసీ నుంచే ఇలా...

భూపాలపల్లి ఏరియాలో అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులు ఉన్నాయి. ఒక్క ఓసీ-3 నుంచి మాత్రమే బొగ్గు రవాణా ఇష్టారాజ్యంగా జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. వివిధ గనులు, ఓసీ నుంచి వచ్చే బొగ్గు లారీ, టిప్పర్‌ను వేబ్రిడ్జి వద్ద బరువు వేసి ఎక్కువ ఉంటే దానిని తొలగించి మరీ పంపిస్తున్నారు. కానీ ఓసీ-3లో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మహిళలను కోటీశ్వర్లు చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలో ఆయన ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మైలారం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి, గణపురం, బుద్దారం, సీతారాంపురం, అప్పయ్యపల్లి, నగరంపల్లి, ధర్మారావుపేట, పరుశురాంపల్లి, వెంకటేశ్వర్లపల్లి, జంగుపల్లి, రవీనగర్, బస్వరాజుపల్లి, చెల్పూరులో రూ. 13.35 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గణపురంలో మహిళా సంఘాలకు రూ. 6.91కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అందజేశారు. మునుపెన్నడూ లేని విధంగా మహిళా సంఘాలకు రుణబీమా, ప్రమాదబీమా పథకాన్ని ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంటన్నర లోపే అసెంబ్లీలో ప్రకటన చేసి చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్‌డీవో పీడీ నరేష్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ కుమార్, నాయకులు గండ్ర సత్యనారాయణరెడ్డి, అశోక్, చోటేమియా, శివశంకర్, శ్రీనివాస్, మలహల్‌రావు, వెంకన్న, ముత్యాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




గణపురంలో మహిళా సంఘాలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కాటారం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధి దేవరాంపల్లి ఎస్సీ కాలనీలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..

గ్రామానికి చెందిన జిముడ దుర్గమ్మకు ముగ్గురు కూతుళ్లు కాగా అందరికీ వివాహం జరిగింది. దుర్గమ్మ భర్త పోచయ్య నాలుగేళ్ల క్రితం మృతిచెందగా ఒంటరిగానే ఆమె వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తోంది. రాత్రిపూట బంధువుల ఇంటి వద్ద నిద్రిస్తోంది. ఈ క్రమంలో దుర్గమ్మ శనివారం రాత్రి భోజనం చేసిన అనంతరం సమీపంలోని బంధువుల ఇంట్లో నిద్రించడానికి వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు హఠాత్తుగా దుర్గమ్మ ఇంట్లో నుంచి మంటలు లేచి శబ్దాలు వస్తుండటంతో పొరుగింటి జిముడ లింగయ్య చూసి కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల ఇళ్లవారు మేల్కొని బయటికి వచ్చి చూడగా అగ్నికీలలు ఉవ్వెత్తున లేచి ఇల్లు మొత్తం కాలిపోతూ కనిపించింది. షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం జరిగిందని తెలుసుకుని పలువురు యువకులు, గ్రామస్థులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మంథని ఫైర్‌స్టేషన్‌కు సమాచారమిచ్చి స్థానికంగా గ్రామపంచాయతీ ట్యాంకర్ సాయంతో మంటలను అదుపుచేసే యత్నాలు చేశారు. ఇంతలో ఫైరింజన్ వచ్చి మంటలను పూర్తిస్థాయిలో ఆర్పేయగా అప్పటికే ఇల్లు మొత్తం దగ్ధమైంది. మొండి గోడలు తప్ప ఇల్లు, ఇంట్లో వస్తువులు, రూ.10వేలు నగదు, కొన్ని బంగారు ఆభరణాలు రూపురేఖలు లేకుండా దగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ.8లక్షల మేర ఆస్తినష్టం జరిగిందని బాధితురాలు కన్నీరుమున్నీరైంది. నిరుపేదనైన తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటోంది. ప్రమాద స్థలాన్ని ట్రాన్స్‌కో ఏఈ ఉపేందర్, ఎల్ఎం ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది రమ, శేఖర్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకుడు ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా సందర్శించారు. మంత్రి ఆదేశాల మేరకు బాధితురాలికి ఆర్థిక సాయంతో పాటు నిత్యవసరాలు అందించారు. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో పంచనామా చేసి 25 కిలోల బియ్యం అందించారు.



మంటల్లో కాలిపోతున్న ఇల్లు

ముఖాముఖి



ఎస్ఎంఎస్ పూర్ణిమ, వ్యవసాయ శాఖ మండల అధికారి (ఏవో), కాటారం

ప్రణాళికాబద్ధంగా డిజిటల్ క్రాప్ సర్వే

ఆంధ్రజ్యోతి: డిజిటల్ క్రాప్ సర్వే ముఖ్యోద్దేశం ఏమిటి?

ఏవో: రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో ఇబ్బంది రాకుండా చేయడం, బ్యాంకర్లు పంట రుణాలను సక్రమంగా అందించేలా చూడ్డమే డిజిటల్ క్రాప్ సర్వే ముఖ్యోద్దేశం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఈ సర్వే ఎలా సాగుతోంది ?

ఏవో: మండలంలో డిజిటల్ క్రాప్ సర్వే ప్రణాళికాబద్ధంగా సాగుతోంది. ఆన్‌లైన్‌లో పంటల వివరాలను ఏఈవోలు పకడ్బందీగా నమోదు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: సర్వే జరుగుతున్న తీరు ఎలా ఉంది ?

ఏవో: మండలంలోని నాలుగు క్లస్టర్ల పరిధిలో వ్యవసాయ శాఖ ఎంపిక చేసిన గ్రామాల్లో 7,650 ఎకరాల్లో డిజిటల్ క్రాప్ సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 6,886 ఎకరాల్లో పూర్తయింది.

ఆంధ్రజ్యోతి: యాసంగిలోపంటల సాగు విస్తీర్ణం ఎలా ఉంది ?

ఏవో: మండలంలో ప్రధానంగా వరి 9,100 ఎకరాల్లో సాగైంది. 8,550 ఎకరాల్లో దొడ్డురకం వడ్లు, 300 ఎకరాల్లో సన్నాలు, 250 ఎకరాల్లో ఆడ-మగ రకం వడ్లు సాగయ్యాయి.

ఆంధ్రజ్యోతి: వరి పంటకు నీటి సమస్య ఉందా?

ఏవో: బోర్ల కింద సాగు చేసిన వరి పంటలో ఇప్పటి వరకు నీటి సమస్య తలెత్తలేదు. ఎండల తీవ్రత అధికమవుతున్న దృష్ట్యా చెరువుల కింద ఆలస్యంగా వేసిన నాట్లకు కొద్దిగా సమస్య రావచ్చు.

ఆంధ్రజ్యోతి: యాసంగి వరి పంటలో తెగుళ్లు ఎలా ఉన్నాయి?

ఏవో: మండలంలో 65 శాతానికి పైగా వరి పొలాలు కంకి దశలో ఉన్నాయి. తెల్లకంకి, ఉల్లి గొట్టం సమస్యలు ఉన్నట్లు గుర్తించాం. ఉల్లిగొట్టం నివారణకు క్లోరాంథనిలిప్రోల్, లామ్డా సైలత్రీన్ ఉన్న మందులను పిచికారీ చేయాలి.

- కాటారం (ఆంధ్రజ్యోతి)

'యువ వికాసం' ఆన్‌లైన్‌కు అవాంతరాలు

- పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వారికి నో ఛాన్స్
- 'రేషన్‌కార్డు' సమస్యలతో పథకానికి దూరం
- కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం ఆరాటం



కేసముద్రం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న 'రాజీవ్ యువవికాసం పథకం' దరఖాస్తునకు ఆన్‌లైన్‌లో పలువురు అర్జీదారులకు అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థికస్వావలంబన సాధించేలా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈపథకం అమలు చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకు ఆర్థిక సాయం అందించనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వం రాయితీతో బ్యాంకు లింకేజీతో ఆర్థిక సహాయం అందిస్తూ స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా ఈ పథకాన్ని రూపొందించారు. ఈ పథకానికి ఏప్రిల్ 5లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తారు. రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న లబ్ధిదారులకు పథకం మంజూరు పత్రాలను అందజేయనున్నారు. పథకం అమలు కోసం ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఎంబీసీ కార్పొరేషన్లు, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ, బీసీ ఫెడరేషన్ విభాగాలుగా ఆన్‌లైన్‌లో 'TSOBMMS NEW.CGG.GOV.IN' పోర్టల్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

నాలుగేళ్ల క్రితం దరఖాస్తు చేసుకుంటే..

కార్పొరేషన్ రుణాల కోసం 2021లో దరఖాస్తు చేసుకున్న వారు.. తాజాగా అప్లై చేసుకునేందుకు ఆన్‌లైన్ సెంటర్‌కు వెళితే వారి దరఖాస్తులను తీసుకోవడం లేదు. సంబంధిత అభ్యర్థి ఆధార్ వివరాలు నమోదు చేయగానే అప్పటి దరఖాస్తు సంఖ్యను తెలుపుతూ మీ దరఖాస్తు పెండింగ్‌లో ఉందని చూపుతోంది. దీంతో నాలుగేళ్లక్రితం దరఖాస్తు చేసుకొని రాయితీ రుణాల కోసం తిరిగి తిరిగి వేసారిపోయిన నిరుద్యోగులకు తాజాగా దరఖాస్తు చేసుకుందామనుకుంటే నిరాశే ఎదురవుతోంది. అంతేకాకుండా రెండు నెలల క్రితం మైనారిటీలకు, దివ్యాంగులకు రూ.లక్ష, రూ.50వేల ఆర్థిక సహాయం అందించే పథకాన్ని ప్రభుత్వం ప్రకటించగా ఇదే పోర్టల్ ద్వారా చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరికి ఈ పథకం ఇంకా అమలు కాలేదు. ఇలా దరఖాస్తు చేసుకున్న మైనారిటీలు, దివ్యాంగులు ప్రస్తుత రాజీవ్ యువ వికాసం పథకానికి అనర్హులుగా దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నట్లుగా చూపుతోంది. మరోవైపు ఈ దరఖాస్తునకు కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కావడంతో వాటి కోసం మీసేవ కేంద్రాలకు, తహసీల్దార్ కార్యాలయానికి అర్జీదారులు పరుగులు తీస్తున్నారు.

రేషన్ కార్డులతో సమస్య..

ఇటీవలె రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించింది. అయితే కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు రేషన్‌కార్డు రావాలంటే కుటుంబ సభ్యులు ఏ ఇతర రేషన్‌కార్డులోను నమోదై ఉండవద్దని అధికారులు సూచించారు. దీంతో కొంత మంది అర్జీదారులు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డుల్లో 'డెలీట్' చేయించుకొని కొత్తకార్డునకు దరఖాస్తు చేసుకున్నారు. వీరి దరఖాస్తులు ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచడంతో రేషన్‌కార్డులు జారీ కాలేదు. దీంతో ఇలాంటి వారందరూ ఇప్పుడు ఈ పథకానికి అనర్హులుగా మిగిలిపోయారు. మరోవైపు చాలా మంది యువకులు పెళ్లి అయి భార్యా, పిల్లలతో వేరు కాపురం ఉంటున్నప్పటికీ తమ తల్లిదండ్రుల రేషన్‌కార్డులోనే ఉండిపోయారు. ఇలాంటి వారు ఒకరు దరఖాస్తు చేస్తే మళ్లీ ఆ రేషన్‌కార్డులో మరొకరికి దరఖాస్తును ఆన్‌లైన్‌లో తీసుకోవడం లేదు.

ఈ విషయంపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జేతిరాంనాయక్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై నిర్ణయం కోసం ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ఇదిలా ఉండగా కొంతమంది ఆయా కార్పొరేషన్ల జిల్లా కార్యాలయాలకు వెళ్లి తమ పాత దరఖాస్తును డెలీట్ చేయించుకొని కొత్తగా ఈ పథకానికి అప్లై చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చివరి తేదీలోగా ఈ పథకంలో ఆన్‌లైన్ దరఖాస్తుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి తమకు అవకాశం కల్పించాలని పలువురు అర్జీదారులు కోరుతున్నారు.

అర్జీదారులు కోరుతున్నవి ఇవే..

- గత నాలుగేళ్లుగా రుణాలు రాకుండా పెండింగ్‌లో ఉంచిన దరఖాస్తునకు 'డెలీట్' ఆప్షన్ ఇస్తే అర్జీదారుడే తన దరఖాస్తును తొలగించుకొని మళ్లీ అప్లై చేసుకునే అవకాశం ఉంటుంది.
- రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తునకు తాత్కాలికంగా అనుమతి ఇవ్వాలి.
- కులం, ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరి కాకుండా ఐచ్ఛికం చేస్తూ దరఖాస్తులను స్వీకరించాలి.

నాలుగేళ్ల నాటి దరఖాస్తు చూపుతోంది

దర్శనపు రమేష్, మహమూద్‌పట్నం, కేసముద్రం మండలం



దివ్యాంగుడినైన తాను ఎస్సీ కార్పొరేషన్‌లో రాయితీ రుణం కోసం 2021, ఫిబ్రవరి నెలలో దరఖాస్తు చేసుకున్నాను. అప్పటి దరఖాస్తుతో నాకు ఇప్పటి వరకు ఎలాంటి రుణం రాలేదు. తాజాగా రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసేందుకు వెళితే 2021 నాటి దరఖాస్తు పెండింగ్‌లో ఉందని, కొత్తగా అప్లై చేసుకునే అవకాశం లేదని ఆన్‌లైన్‌తో చూపుతోంది.

రేషన్‌కార్డులో పేరు డెలీట్ చేయించడంతో సమస్య

ఎండీ.పర్వీన్, కేసముద్రం స్టేషన్



నాకు వివాహం కావడంతో మా తల్లిదండ్రుల రేషన్‌కార్డులో నా పేరును డెలీట్ చేయించి నా భర్తతో కలిపి కొత్త రేషన్‌కార్డు కోసం ఇటీవలె దరఖాస్తు చేసుకున్నాను. రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసేందుకు వెళితే రేషన్‌కార్డు లేకపోవడంతో అప్లై కావడంలేదు. తనకు కొత్త కార్డు జారీ చేయడం లేదా రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా తాత్కాలికంగా తనకు దరఖాస్తునకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా.

పండుగకు వచ్చి పరలోకానికి..

- ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, కారు
- ముగ్గురు మృతి, మరొకరి పరిస్థితి విషమం
- మరో ఎనిమిది మందికి గాయాలు
- సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఘటన
- స్వగ్రామం కంతాయపాలెంలో విషాదం


ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ

సూర్యాపేట క్రైం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): బంధువుల ఇంట్లో జరిగిన పండుగకు వచ్చి బంధుమిత్రులతో సరదాగా గడిపి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండగా, మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని బీబీగూడెం సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగింది. మహబూబాబాద్‌జిల్లా తొర్రూరు మండలం కంతాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్(34) హైదరాబాద్‌లో కుటుంబంతో నివసిస్తూ తన కారును సాఫ్ట్‌వేర్ కంపెనీకి అద్దెకు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, ఆదివారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం కోటపహాడ్ గ్రామంలో రవీందర్ భార్య రేణుక(29) తరపు బంధువులైన కోతి జనార్దన్ నివాసంలో నిర్వహించిన ఉప్పలమ్మ పండుగకు హైదరాబాద్ నుంచి కుటుంబంతో కలిసి వారి కారులో వచ్చారు. పండుగ సందర్భంగా బంధువులతో సరదాగా గడిపి భోజనం చేసిన అనంతరం తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరారు.

రవీందర్‌తోపాటు భార్య రేణుక, కుమార్తె రితిక(7), కుమారుడు రిషికృష్ణతోపాటు వారి బంధువులైన కడారి కరుణాకర్, ఆయన భార్య పుష్ప, గంధం మధు, గంధం సాత్విక, గంధం గగన్‌చందర్, గంధం మల్లికార్జున్, కడారి జస్విన్‌తో కలిపి మొత్తం 11మంది కలిసి కారులో బయలుదేరారు. కారు చివ్వెంల మండలం బీబీగూడెం సమీపంలోకి రాగానే సూర్యాపేట నుంచి ఖమ్మం వెళ్తున్న సూర్యాపేట డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు సాయంత్రం ఐదు గంటల సమయంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న గడ్డం రవీందర్, అతడి భార్య రేణుక, కుమార్తె రితిక అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న రవీందర్ కుమారుడు రిషికృష్ణ పరిస్థితి విషమంగా ఉంది. అతడిని మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు. మిగిలిన వారికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్పీ కొత్తపల్లి నర్సింహ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన బస్సును పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. డీఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన వాహనాలను పక్కకు తీయించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

కంతాయపాలెంలో విషాదం

తొర్రూరు రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంతాయపాలెంలోని ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలతో పాటు.. వారి ఎనిమిదేళ్ల కూతురు దుర్మరణం చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గడ్డం రవీందర్ కంతాయపాలెం గ్రామస్థుడైనప్పటికీ ప్రేమ వివాహం కావడంతో భార్య రేణుకతో కలిసి హైదరాబాద్‌లోనే నివాసముంటూ కారు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రవీందర్ చిన్న వయస్సులోనే తండ్రి మృతి చెందడంతో తల్లి లక్ష్మి ఒక్కరే స్వగ్రామంలో ఉంటోంది. సూర్యాపేట ప్రమాదంలో కొడుకు, కోడలు, మనువరాలు మృతి చెందినట్లు తెలియగానే కన్నీటిపర్యంతమైంది. మృతుడి తల్లి కూడా ఉప్పలమ్మ పండుగకు కోటపహాడ్‌కు వెళ్లి, అక్కడే బంధువుల ఇంట్లో ఉన్నట్లు సమాచారం.


కంతాయపాలెంలోని మృతుడు రవీందర్ ఇల్లు


దేవన్నపేట పంప్‌హౌస్‌లో అధికారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాల్గొన్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

దేవాదుల ప్రాజెక్టు పనులపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎండిపోయిన పంటలు
- ఎకరానికి రూ.25వేల పరిహారం ఇవ్వాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్ నాయకులతో కలిసి దేవాదుల పంప్‌హౌస్ సందర్శన

హనుమకొండ టౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు సాగు నీరందించేందుకు బీఆర్ఎస్ హయాంలో పూర్తయిన దేవాదుల ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధ్వజమెత్తారు. ఆదివారం హనుమకొండ జిల్లా దేవన్నపేటలోని దేవాదుల పంప్‌హౌస్ ఫేజ్-3 మోటార్లను బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం పంప్‌హౌస్ పనులను పరిశీలించి అక్కడి అధికారులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రాజెక్టుపై నిర్లక్ష్యంతో రైతుల పంటలు ఎండిపోయాయని అన్నారు. పంట ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. దేవాదుల మూడో దశ కింద వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సిద్ధిపేట, సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి జిల్లాల్లో సుమారు 5లక్షల 57వేల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు ఇచ్చేలా బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూపకల్పన చేశామన్నారు. దేవాదుల మూడో దశ కింద రూ.1,494కోట్లతో రామప్ప చెరువు నుంచి ఉనికిచర్లకు టన్నెల్, దేవన్నపేట వద్ద పంప్‌హౌస్ పనులను అప్పటి సీఎం కేసీఆర్ పూర్తి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 15నెలలుగా పెండింగ్ పనులు ముందుకు సాగక మోటార్ల బిల్లులు పెండింగ్ పెట్టి నిర్లక్ష్యం చేశారని ఎర్రబెల్లి విమర్శించారు. పంటలు వేల ఎకరాల్లో ఎండిపోవడంతో రైతుల ఒత్తిడితో వారం నుంచి మోటార్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వెంటనే అధికారులతో మాట్లాడి రైతులకు తక్షణమే మోటార్లను ఆన్ చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అయితే సోమవారం నుంచి సాగునీరు అందుతుందని అధికారులు చెప్పారని దయాకర్‌రావు వెల్లడించారు.

ఈకార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, చింతల యాదగిరి, రాజు నాయక్ పాల్గొన్నారు.

అతివేగంతో డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు

- తప్పిన ప్రమాదం
- డ్రైవింగ్ సీట్లో బాలుడు?!



ములుగులో ప్రమాదానికి గురైన కారు

ములుగు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో ఆదివారం అతివేగంతో అదుపు తప్పిన ఓ కారు డివైడర్ పైకి దూసుకుపోయింది. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. హనుమకొండ నుంచి ఏటూరునాగారం వైపునకు వెళ్తున్న ఓ కారు ములుగు ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో ఒక్కసారిగా అదుపు తప్పి డివైడర్‌పైకి ఎక్కి ఆగిపోయింది. స్పందించిన చుట్టుపక్కల వారు కారును పక్కకు తొలగించారు. సంఘటనలో కారు ముందు భాగం దెబ్బతింది. ఆ సమయంలో కారులో ఓ వ్యక్తి, మహిళ, ఇద్దరు మైనర్ బాలురు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కారును బాలుడు నడుపుతున్నాడని చెప్పారు. కారు ఆగిపోయింది కానీ ప్రజలపైకి దూసుకుపోయినా, ఎదురుగా ఏదైనా భారీ వాహనం వచ్చినా ఊహించని ప్రమాదం జరిగి ఉండేదని తెలిపారు. కాగా, కొద్దిసేపటి తర్వాత కారు అక్కడి నుంచి వెళ్లిపోయింది.

మతం పేరిట జరుగుతున్న దౌర్జన్యాలను అడ్డుకోవాలి

- ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్
- ఘనంగా ఉమ్మడి జిల్లా ఎస్ఎఫ్ఐ సమ్మేళనం


మాట్లాడుతున్న సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, హాజరైన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మతం పేరుతో జరుగుతున్న దౌర్జన్యాలను అడ్డుకోవాలని, ప్రపంచంలో ఏ మతంలో, మనుషుల మధ్య అసమానతలు లేవని, కేవలం మనువాదంలోనే అసమానతలున్నాయని వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వవిద్యార్థి నాయకుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఎస్ఎఫ్ఐ నాయకులు డాక్టర్ రంగారావు, సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఈసంపెల్లి బాబు, అరుణశ్రీలు అధ్యక్షవర్గంగా వ్యవహరించగా, ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మనువాదాన్ని ఓడించడానికి ఎస్సీలు, బీసీలు మాత్రమే కాకుండా అగ్రవర్ణాల్లోని ప్రగతిశీల భావాలున్న వారందరినీ కలుపుకుపోవాలని పిలుపునిచ్చారు. సాధారణంగా బతకడం కూడా విలువైనదని, అది ఎస్ఎఫ్ఐ నేర్పించిందన్నారు. ప్రస్తుతం కుల పిచ్చి పెరిగిందని, కుల రహిత సమాజాన్ని కోరుకోవాలన్నారు. త్యాగ ధనులను ప్రపంచం మరిచిపోదని, దుర్మార్గం అనేది తాత్కాలికంగానే భయపెడుతోందన్నారు. శ్రామిక ప్రజలతో నడవడమే చైతన్యమన్నారు. వారంలో ఒక్క రోజైనా మీ బిడ్డల్ని పని చేయమని చెప్పాలని ఆయన కోరారు. మనిషి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని వెంకన్న సూచించారు.

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ నాగేశ్వర్ మాట్లాడుతూ.. కేంద్రం చేయాలనుకుంటున్న డీలిమిటేషన్ భారత సమాఖ్య స్ఫూర్తిపై దాడే అని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారత దేశ ఔన్నత్యాన్ని చాటిందని, అలాంటి దేశంలో నేడు ఒకే జాతి, ఒకే మతం, ఒకే ఎన్నికలు అంటూ కొత్త విధానాలను ప్రవేశపెడుతున్నారని మండిపడ్డారు. మతాన్ని వ్యతిరేకించడం కాదని, మత ఉన్మాదాన్ని వ్యతిరేకించాలని, దేశంలో లౌకికవాదం, స్వేచ్ఛపై దాడి జరుగుతోందని వాపోయారు. దేశంలో 22కోట్ల మంది ప్రజలు రూ.375 దినసరి వేతనం తీసుకోగా, గౌతం అదానీ మాత్రం రూ.1,600కోట్ల వేతనం తీసుకుంటున్నాడని, ఈ అసమానతలకు కారణం ఎవరని ఆయన విమర్శించారు. సమాజంలో అసమానతలను ప్రశ్నించడాన్ని ఎస్ఎఫ్ఐ నేర్పిందని, ఆలోచనల సంగ్రామంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆధిపత్యాన్ని ప్రశ్నించడం విద్యార్థి ఉద్యమం నేర్పిందన్నారు. ఎస్ఎఫ్ఐలో ఉన్నప్పుడు మనం ఎలా ఉన్నామో బయటకు వచ్చాక ఎలా ఉన్నామనేది ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమ్మేళనంలో ఒక కార్యాచరణ నిర్దేశించుకొని ముందుకు కదలాలన్నారు.

సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ.. పాట, పల్లవి.. గెరిల్లాలాగా ఉండాలని తన తండ్రి చిన్నతనంలో తనకు చెప్పారని, ఆనాడు అందుకున్న మాటా-పాటా ఈ రోజు వరకు కొనసాగుతోందన్నారు. సొంతంగా కవులు, కళాకారులుగా ఎదిగిన వాళ్లు తనకంటే గొప్పవాళ్లన్నారు. తనకు పాటలు రాయడానికి విద్యార్థి ఉద్యమం, కమ్యూనిస్టుపార్టీలు, ఎర్రజెండాలే ప్రేరణ అని అన్నారు. గుండెలను రగిలించే మాట నుంచే మంచి పాట పుడుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా పూర్వపు అధ్యక్షుడు జి.రాములు మాట్లాడుతూ.. 1960-70 మధ్య కాలంలో విద్యార్థి ఉద్యమాలు అంతర్జాతీయ స్థాయిలో జరిగాయని, ఫ్రాన్స్, వియత్నాం, కంపూచియాలో ఉద్యమాలు పతాకస్థాయిలో జరిగాయని గుర్తు చేశారు. విద్యార్థి ఉద్యమాలే వ్యక్తిత్వ వికాసాన్ని కలిగిస్తాయన్నారు. నాడు హనుమకొండలోని కుమార్‌పల్లి వామపక్ష కేంద్రంగా ఉండేదని, అక్కడే ఎస్ఎఫ్ఐలో చేరి హాస్టళ్ల, ఆర్ట్స్ కళాశాల, కేయూసీలోని విద్యార్థి ఉద్యమాన్ని పటిష్టం చేశామన్నారు. ఇలాంటి సమ్మేళనాలు మరిన్ని కొనసాగాలని సూచించారు. ఈ సమ్మేళనం ప్రారంభానికి ముందు ఎస్ఎఫ్ఐ పతాకాన్ని రాములు ఆవిష్కరించారు. సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వీరయ్య, కేయూ మాజీ వీసీ డాక్టర్ రమేష్, సభ్యులు ఎ.నర్సింహారెడ్డి, డాక్టర్ పసునూరి రవీందర్, తాళ్ల నాగరాజు, కె.సారయ్య, జి.ప్రభాకర్ రెడ్డి, సీహెచ్.రంగయ్య, టి.ఉప్పలయ్య, కె.వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, రాగుల రమేష్, బండి పర్వతాలు, మేరుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య


సోమయ్య (ఫైల్)

మరిపెడ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి శనివారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సతీశ్ గౌడ్ తెలిపారు. పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన వల్లందాసు సోమయ్య కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన ఆయన శనివారం రాత్రి తన వ్యవసాయ చేను వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. గుర్తించిన కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమయ్య మృతి చెందాడు. కుమారుడు గణేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

'మాపై అకారణంగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు'

మహబూబాబాద్ రూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : తమపై అకారణంగా ఎస్సీఎస్టీ కేసు నమోదు చేశారని మహబూబాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ ప్రమోద్‌రెడ్డితో పాటు వీరన్న, పూర్ణ చందర్‌రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను, అతడి కుటుంబసభ్యులకు సంబంధించిన సర్వే నెంబర్ 275, 278, 279లో భూమి లేదన్నారు. దాదాపు 10 కేసుల్లో శ్రీను ఓడిపోయినట్లు చెప్పారు. ఇప్పటి వరకు అతడి కుటుంబానికి భూమి లేదని రెవెన్యూ అధికారులు చెప్పారన్నారు. ఈ మధ్య చేసిన ఎంజాయ్‌మెంట్ సర్వేలో కూడా అతని కుటుంబసభ్యుల పేరుపై ఎలాంటి భూమిలేదని తేలినట్లు చెప్పారు. తమ వద్ద డబ్బులు తీసుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమై చివరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేశారని పేర్కొన్నారు.

జాతీయ సదస్సుకు కందాల రామయ్య



ములుగు కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణకు చెందిన విద్యావేత్త, మనోవైజ్ఞానిక వేత్త కందాల రామయ్య జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన వికసిత్ భారత్ కోసం కౌమార విద్యా సమస్యలు, సవాళ్లు, పరిష్కారాలు అనే జాతీయ సదస్సులో తన పరిశోధన పత్రాన్ని సమర్పించేందుకు ఎంపికయ్యారు. కౌమార దశలో బాలికల్లో ఒత్తిడిని ఎదుర్కొనే విధానాలు అనే అంశంపై ఆయన చేసిన పరిశోధన, విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని, ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధతులను విశ్లేషిస్తోంది. జాతీయ మెంటర్, జాతీయ, రాష్ట్ర రిసోర్స్‌పర్సన్‌గా విద్యా రంగానికి సేవలందిస్తున్న రామయ్య మనోవిజ్ఞాన శాస్త్రంలో భావోద్వేగ ప్రజ్ఞ, ఒత్తిడి, ఒత్తిడిని ఎదుర్కొనే విధానాలు, మంత్రణం, మార్గదర్శనం, తదితర అంశాల్లో విశేష పరిశోధనలు చేస్తున్నారు. ఈనెల 24, 25 తేదీల్లో భోపాల్‌లో జరిగే సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఈసందర్భంగా డీఈవో పాణిని, ఏఎంవో కె.మల్లారెడ్డి, విద్యావేత్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

క్షయను జయించొచ్చు..

- అందుబాటులో అధునాతన చికిత్స
- రోగులకు ఉచితంగా మందులు, పోషకాహారం
- ఆరు నెలల పాటు నెలకు రూ. 1000 సాయం

నేడు ప్రపంచ క్షయ దినోత్సవం



హనుమకొండ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : చిన్నదగ్గే కదా అని వదిలేస్తే అది క్షయగా మారి ప్రాణాలు తీస్తుంది. క్షయను దేశం నుంచి తరిమేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ప్రాథమిక దశలోనే దీన్ని గుర్తించే కార్యక్రమాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టారు. 2025 నాటికి ఈ వ్యాధిని దేశం నుంచి దూరం చేయాలన్న భారత ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవడానికి జిల్లా క్షయ నిర్మూలన శాఖ ఆధ్వర్యంలో అత్యాధునిక నిర్ధారణ పరీక్షలు, లక్షల విలువైన మందులు రోగులకు ఉచితంగా అందిస్తున్నారు. సోమవారం ప్రపంచ క్షయ నిర్మూలన దినం సందర్భంగా ప్రత్యేక కథనం.

క్షయ అంటే..

క్షయ (ట్యుబర్క్యులోసిస్) అంటువ్యాధి. ఇది పురుషులకు ఏ వయసులోనైనా ఎవరికైనా సోకవచ్చు. ఇది శరీరంలో ఏ భాగానికైనా రావచ్చు. ఎక్కువగా ఊపిరితిత్తులకు సోకుతుంది. దీనినే శ్వాసకోశ క్షయ అంటారు. క్షయ వ్యాధి సూక్ష్మక్రిముల ద్వారా సంక్రమిస్తుంది. క్షయరోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు సూక్ష్మక్రిములు గాలిలోకి సన్నని తుంపర్లుగా వెళ్తాయి. ఈ తుంపర్లు ఆరోగ్యవంతులు పీల్చినప్పుడు వారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. ఎయిడ్స్ వ్యాధి సోకిన వారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

ఈసారి థీమ్.. 'అవును.. మనం టీబీని అంతం చేయగలం'

జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రతీ సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినాన్ని జరుపుతున్నారు. 'అవును.. మనం టీబీని అంతం చేయగలం' అనేది ఈ సంవత్సరం థీమ్. క్షయ వ్యాధి నిర్మూలనకు అందరూ సంఘటితంగా కృషి చేసినప్పుడు ఈ మహమ్మారిని భూమి నుంచి శాశ్వతంగా తొలగించగలం.

క్షయ నివారణకు చర్యలు

క్షయ నివారణకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తెమడ పరీక్షలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ, ముల్కనూరు, పరకాలలో ట్రీట్‌మెంట్ యూనిట్లు, వ్యాధి నిర్ధారణ, ఫాలోఅప్ సేవల కోసం జిల్లాలో ఆరు డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు, జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబినాట్, ట్రూనాట్ మిషన్స్ వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డీఎస్టీ ల్యాబొరేటరీ పని చేస్తున్నాయి. శాంపిళ్లను జిల్లా క్షయ నిర్మూలనా కేంద్రానికి పంపి నిర్ధారణ చేస్తున్నారు. అక్కడ నిర్ధారణ కాకుంటే సిబినెట్ అనే యంత్ర సాయంతో 48 గంటల్లో వ్యాధి నిర్ధారణ చేసి నివేదిక ఇస్తున్నారు. ఊపిరితిత్తుల్లో క్షయ ఉంటే ఎక్స్‌రే తీస్తారు. అందులోనూ నిర్ధారణ కాకపోతే ఎల్‌పీఏ, ఎంజీఐటీ, లిక్విడ్‌కల్చర్ పరీక్షలను హైదరాబాద్‌లో చేయిస్తున్నారు. హనుమకొండలోని 20 పడకల టీబీ ఆసుపత్రి క్షయ రోగులకు సేవలందిస్తోంది.

హనుమకొండ జిల్లాలో 2024లో క్షయ కేసులు

మండలం	బాధితులు సంఖ్య
హసన్‌పర్తి	96
ఐనవోలు	25
కాజీపేట	454
ధర్మసాగర్	37
హనుమకొండ	564
వేలేరు	11
భీమదేవరపలి	27
ఎల్కతుర్తి	36
ఆత్మకూరు	35
కమలాపూర్	58
శాయంపేట	33
నడికూడ	43
పరకాల	27
దామెర	17
మొత్తం	1,463

తగ్గిన క్షయ కేసులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్షయ కేసులు క్రమంగా తగ్గుతున్నాయి. గతంలో పోలిస్తే టీబీ కేసులు తగ్గినందుకు 2022లో హనుమకొండ జిల్లాకు రజత పతకం లభించింది. గత సంవత్సరం టీబీ లక్షణాలు ఉన్న 22,770 మందికిగాను 20,956 (92 శాతం) మందికి పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధి నిర్ధారణ అయిన 1,848 మందికి చికిత్స అందించారు. హనుమకొండ ట్రీట్‌మెంట్ యూనిట్ పరిధిలో 1,088, పరకాల ట్రీట్‌మెంట్ యూనిట్ పరిధిలో 237, ముల్కనూరు పరిధిలో 208 మందికి చికిత్స అందించారు. 774 మందికి నిక్షయ పోషణ ద్వారా చికిత్స కాలానికి రూ.1000 చొప్పున వారి ఖాతాలో జమ చేశారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 363 కేసులను గుర్తించారు.

క్షయ లక్షణాలు

రెండు వారాలకు మించి ఎడతెరిపిలేని దగ్గు వస్తుంది. సాయంత్రం జ్వరం వస్తుంది. ఆకలి తగ్గుతుంది. ఛాతినొప్పి, బరువు తగ్గడం, కఫం (తెమడ)లో రక్తం పడడం ఉంటుంది. క్షయవాధిని నివారించవచ్చు. రెండు సార్లు కఫం పరీక్ష చేయించాలి. ఒకవేళ రెండు సార్లు పరీక్షలు నెగెటివ్ అయితే రోగి ఎక్స్‌రే తీయించుకోవడం అవసరం.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పుట్టిన వెంటనే పసిబిడ్డలకు బీసీజీ సూది మందు ఇప్పించాలి. దగ్గు వచ్చినప్పుడు గుడ్డ నోటికి అడ్డు పెట్టుకోవాలి. క్షయ రోగి ఎక్కడ పడితే అక్కడ ఉమ్మివేయరాదు. మందులు వాడే సమయంలో రియాక్షన్ వస్తే భయపడకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. మందులు క్రమంగా వాడడం అతి ముఖ్యం. వ్యాధి లక్షణాలు తగ్గినా వైద్యం మధ్యలో ఆపరాదు. క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్న ఇంట్లో ఆరు సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు డాక్టర్ సలహా మేరకు మందులు ఇప్పించాలి. చికిత్సకు సంబంధించిన మాత్రలు రోగులు క్రమం తప్పకుండా వాడాలి. రోగికి సంబంధించిన కుటుంబ సభ్యులకూ టీబీ పరీక్ష జరపాలి. రోగి మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని క్రమం తప్పకుండా తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం, ఇతర చెడు అలవాట్లను ఆపివేయాలి. ముందు జాగ్రత్తగా నోటికి ఒక రుమాలును ధరించడం వల్ల దగ్గినప్పుడు టీబీ ఇతరులకు వ్యాపించకుండా నిరోధించవచ్చు. వ్యాయామం, యోగ ఆశావహ దృక్పథం మొదలైన మంచి ఆరోగ్య పద్ధతులు పాటించాలి.

నయమవుతుంది..

ప్రత్యక్ష పర్యవేక్షణ స్వల్పకాలిక చికిత్స (డీఓటీఎస్) ద్వారా క్రమం తప్పకుండా మందులు వాడాలి. ఈ మందులు చికిత్స అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉంది. కొత్తగా గుర్తించిన రోగుల చికిత్స కాలం ఆరు, ఏడు నెలలు. సరిగ్గా మందులు వాడక పోవడం వల్ల వ్యాధి ముదిరిన వారికి ఒకసారి నయమై మళ్లీ వ్యాధి తిరగబెట్టిన వారికి చికిత్స కాలం 8, 9 మాసాలు పడుతుంది. డీబీటీ పథకం ద్వారా ప్రభుత్వం టీబీ చికిత్స తీసుకునేవారికి పోషకాహారం కోసం ప్రతీ నెల రూ.1000 ఆరు నెలలు ఇస్తుంది. క్షయ నిర్ధారణ పరీక్షలు, కావాల్సిన మందులు, పోషకాహారం, భత్యం ఉచితంగా లభిస్తుంది. మరింత సమాచారం కోసం దగ్గరలోని ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సంప్రదించవచ్చు.

క్షయపై అవగాహన ర్యాలీ

డాక్టర్ హిమబిందు, హనుమకొండ జిల్లా క్షయ నియంత్రణ అధికారి

క్షయ వ్యాధి గురించి విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, కార్మికులు, గ్రామీణులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. చికిత్సా విధానంలో వస్తున్న మార్పులు, ఇతర అంశాలపై ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు, ఎంబీబీఎస్ విద్యార్థులు, సిబ్బందికి సెమినార్లు నిర్వహి స్తున్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినాన్ని పురస్కరించుకొని ఈనెల 24న ఉదయం 10 గంటలకు భద్రకాళి గుడి అర్చి నుంచి కేఎంసీ వరకు ర్యాలీ తీస్తున్నాం. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశాం. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో ఏ అప్పయ్య తదితరులు టీబీపై అవగాహన కల్పిస్తారు.

అక్రమార్కుడిపై చర్యలేవి ?

- ➡ నకిలీ సర్టిఫికెట్ల సూత్రధారిపై చర్యలకు ఆర్జేడీ వెనుకంజ
- ➡ నేడు ఆర్జేడీ కార్యాలయం వద్ద టీటీయూ ఆధ్వర్యంలో ధర్నా



వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): నకిలీ సర్టిఫికెట్ల (డూప్లికేట్ మెమోలు) కుంభకోణం, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ మహిళా ఉపాధ్యాయులను వేధిస్తున్న ఓ ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవడంలో వరంగల్ పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ మీనమేషాలు లెక్కపెడుతున్నారని తెలంగాణ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరోపణలు చేస్తున్నారు. కావాలనే ఆర్జేడీ హెడ్మాస్టర్‌ను కాపాడుతున్నారని విమర్శిస్తున్నారు. సదరు హెడ్మాస్టర్‌పై వచ్చిన ఆరోపణలన్నీ వాస్తవమేనని జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఈవో ఇచ్చిన నివేదికను ఆర్జేడీ బుట్టదాఖలు చేసి ఎలాంటి శిక్ష లేని సెన్సూర్ ఇచ్చి తన బాధ్యతలను విస్మరించినట్లు వారు చెబుతున్నారు. ఆరోపణలు రుజువైన వెంటనే సస్పెండ్ చేయాల్సిన ఆర్జేడీ.. అందుకు భిన్నంగా న్యాయపరమైన అంశాలున్నాయంటూ దాటవేత ధోరణి ప్రదర్శించడం అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు. అయితే నిబంధనల మేరకు శాస్త్రీయంగా విచారణ జరుగలేదని, అలాంటి నివేదికపై చర్యలు తీసుకోవడం సబబు కాదని ఆర్జేడీ స్పష్టం చేశారు.

ఆర్జేడీ కార్యాలయం వద్ద నేడు టీటీయూ ధర్నా

ఆర్జేడీ వ్యవహారశైలికి నిరసనగా సోమవారం వరంగల్ ఆర్జేడీ కార్యాలయంలో ధర్నా చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్.నరేందర్‌నాయక్, జి.శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. సదరు హెడ్మాస్టర్ అక్రమాలు, వేధింపులు రుజువైన నేపథ్యంలో వెంటనే విధుల నుంచి తొలగించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్యాంపరింగ్‌లు, నకిలీ మెమోలకు బాధ్యుడైన సదరు హెడ్మాస్టర్‌పై క్రిమినల్ కేసులు పెట్టించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

విచారణలో రుజువైన ఆరోపణలు జయశంకర్ భూపాపల్లి జిల్లా కాటారం జడ్పీహెచ్‌ఎస్‌లో 1997లో పదో తరగతి పూర్తి చేసిన గంధం రమేష్ అనే వ్యక్తి టెన్త్ మెమో ఆధారంగా గుర్రాల రమేష్ అనే వ్యక్తికి డూప్లికేట్ పదో తరగతి మెమోను అందజేసిన విషయంలో సదరు హెడ్మాస్టర్ అక్రమం రుజువైంది.

- మహాముత్తారం జడ్పీహెచ్‌ఎస్‌లో 2015 నుంచి 2018 వరకు హెడ్మాస్టర్‌గా పనిచేసిన సదరు హెచ్‌ఎం అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడటంతోనే రికార్డుల ట్యాంపరింగ్‌కు పాల్పడిన సంఘటనలు రుజువు అయ్యాయి. అదే పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరంలో మొత్తం కేవలం 45 రోజులు మాత్రమే బడికి హాజరైన విషయం రుజువైంది.
- అదే పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఆదివాసీ మహిళా ఉపాధ్యాయురాలిని వేధింపులకు గురిచేసిన సంఘటన, మరో ఉపాధ్యాయుడికి ఈఎల్స్ ఇవ్వకుండా వేధింపులు, ఆర్ట్‌క్రాఫ్ట్ టీచర్‌కు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్ మాయంతో పాటు ఇతర ఉపాధ్యాయులను వివిధ రకాలుగా వేధింపులకు గురిచేసిన సంఘటనలు రుజువయ్యాయి.
- 2015 వరకు సదరు హెడ్మాస్టర్‌కు సదరమ్ అంగవైకల్య ధ్రువీకరణ పత్రం లేనప్పటికీ పదోన్నతి పొందాడని టీటీయూ నేతలు ఆరోపణలు చేస్తున్నారు.

ఎంజీఎం ఇన్‌చార్జ్ ఆర్‌ఎంవోలుగా ఇద్దరికి బాధ్యతలు

వరంగల్ మెడికల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సివిల్ సర్జన్ ఆర్‌ఎంవోగా డాక్టర్ అంబి శ్రీనివాస్, డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్‌ఎంవోగా డాక్టర్ శశికుమార్‌లకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య విద్యా సంచాలకుడు ఆర్‌సీ నెంబర్ 4022ను 2025 విడుదల చేశారు. ప్రస్తుతం ఎంజీఎం ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ హోదాలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అంబి శ్రీనివాస్‌కు సివిల్ సర్జన్ ఆర్‌ఎంవోగా, సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ శశికుమార్‌కు డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్‌ఎంవోగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.


డిప్యూటీ సివిల్ సర్జన్ శశికుమార్


డాక్టర్ అంబి శ్రీనివాస్

కొమ్మాల జాతరకు పోటెత్తిన భక్తులు


దర్శనం కోసం క్యూలో వెళ్తున్న భక్తులు

గీసుగొండ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 50వేల మంది భక్తులు ఒక్క రోజే స్వామివారిని దర్శించుకున్నట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం సెలవు దినం కావటంతో ఉదయం నుంచే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగి క్యూ లైన్‌లో కిక్కిరిసిపోయాయి. ప్రత్యేక, శీఘ్ర దర్శనాల క్యూ లైన్‌లు కూడా భక్తులతో నిండిపోయాయి. గంటల తరబడి భక్తులు క్యూ లైన్‌లో నిలబడి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక, శీఘ్రదర్శనాల కోసం గర్భగుడి వెనుక భాగం నుంచి ఉన్న క్యూలైన్‌లు ఇరుకుగా ఉండడంతో ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. కనీసం ఫ్యాన్‌లను కూడా ఏర్పాటు చేయలేదని భక్తులు మండిపడ్డారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు, విష్ణు, పణీంద్ర, ఉత్సవ కమిటీ చైర్మన్ కడారి రాజు పాల్గొన్నారు.

వైభవంగా ఐనవోలు మల్లన్న కల్యాణం

ఆలయ ప్రాంగణం.. పసుపుమయం » ఆకట్టుకున్న 50 అడుగుల పెద్దపట్నం » తరలివచ్చిన భక్తులు

ఐనవోలు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఐనవోలు మల్లికార్జునస్వామి వారాంతపు జాతరలో చివరి ఆదివారం మల్లన్నస్వామి కల్యాణం, పెద్దపట్నం వైభవంగా నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాలు ముగిశాక ఉగాదికి ముందు వైదిక పద్ధతిలో స్వామి వారి కల్యాణం జరుపుతూ జానపదుల తంతులో పెద్ద పట్నం వేయడం ప్రత్యేక తంతుగా నిలుస్తోంది. అందులో భాగంగా బలిజే మేడమ్మ, గొల్లకేతమ్మ అమ్మవార్ల సమేత మల్లికార్జునస్వామి కల్యాణం కనుల పండువగా కనువిందు చేసింది. వేద మంత్రోచ్ఛరణల నడుమ వైదిక పద్ధతిలో శాస్త్రోక్తముగా ఆలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆధ్వర్యంలో ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తంశర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధుశర్మ, నరేష్‌శర్మ, దేవేందర్, శ్రీనివాస్‌లు కల్యాణాన్ని నిర్వహించారు. ఒగ్గు పెద్ద పూజారులు మజ్జిగ మహేందర్, మజ్జిగ రాజయ్య, మజ్జిగ అశోక్‌ల ఆధ్వర్యంలో 60 మంది ఒగ్గుపూజారులు 7 గంటలు శ్రమించి 50 అడుగుల పెద్ద పట్నం'ను అద్భుతంగా వేశారు.

పెద్దపట్నంపై భక్తుల శివతాండవం

మల్లన్న స్వామికి అత్యంత ప్రీతికరమైన పెద్దపట్నాన్ని ఆలయ ప్రాంగణంలోని కాకతీయుల నృత్య మండపానికి ఉత్తరం వైపున 50 అడుగుల వెడల్పు, పొడవుతో వివిధ రకాల చూర్ణములు (పిండి) ముగ్గులతో ఒగ్గు పూజారులు అందంగా పట్నం వేశారు. కల్యాణం తదుపరి ఉత్సవ విగ్రహాలతో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు పట్నం చుట్టూ ప్రదక్షిణ చేశారు. పట్నంపైన శ్రీగొల్లకేతమ్మ, బలిజె మేడలమ్మ అమ్మవార్ల సమేత మల్లన్న స్వామి ఉత్సవ విగ్రహాలను ఆవాహనం చేసి ఒగ్గు కథ ద్వారా కల్యాణం గాథను పఠించారు. భక్తులు భక్తి పారవశ్యంతో పట్నంపై మండుటెండలో మైమరిచి నృత్యం, శివతాండవం చేయడం కనువిందుగా నిలిచింది. పోలీసులు పెద్దపట్నం వద్ద బందోబస్తు నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో దేవస్థానం ప్రాంగణం కిటకిటలాడింది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం రాత్రి వరకు సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా, ఉదయం స్వామి వారి మేలుకొలుపు సుప్రభాత ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, విశేష అభిషేకాలు కొనసాగాయి. భక్తులు మొక్కులు చెల్లించి స్వామివారిని దర్శించుకున్నారు. ధర్మదర్శనానికి సుమారు 5 గంటల సమయం పట్టగా శీఘ్రదర్శనానికి 2 గంటలు పట్టింది. క్యూ వద్ద పోలీసులు, వాగ్దేవి కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు బందోబస్తును నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.


స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


పెద్దపట్నాన్ని తొక్కుతూ బండారి(పసుపు)ని తీసుకెళ్తున్న భక్తులు

కాయ్ రాజా.. కాయ్..

- ఐపీఎల్ క్రికెట్ సీజన్ వేళ జోరుగా బెట్టింగ్
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో మళ్లీ మొదలైన దందా
- పోలీసుల నామమాత్రపు చర్యలతో సాగుతున్న బాగోతం

హనుమకొండ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ ప్రారంభం కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బెట్టింగ్ దందా మళ్లీ మొదలైంది. బంతి బంతికి ఉత్కంఠ, క్షణాల్లో మారే ఫలితం. చూస్తున్నంత సేపు క్రికెట్ అభిమానులు పిచ్చెక్కిపోతుంటారు. దీనినే అవకాశంగా తీసుకొని కొందరు బుకీలుగా అవతారమెత్తి బెట్టింగ్‌లకు తెరలేపుతున్నారు. క్రికెట్ అంటే పడి చచ్చే యువతనే లక్ష్యంగా చేసుకొని వారిని ముగ్గులోకి దించి బెట్టింగ్‌లు కాయిస్తున్నారు. సులభంగా డబ్బు సంపాదించేందుకు అలవాటు పడ్డవారు పెద్ద ఎత్తున క్రికెట్ బెట్టింగ్‌లకు దిగుతున్నారు.

అద్దె ఇళ్లే అడ్డాలు

బెట్టింగ్ కోసం బుకీలు అద్దె ఇళ్లనే అడ్డాలుగా మార్చుకుంటున్నారు. అపార్టుమెంట్లు, ఇంటర్నెట్ సెంటర్లను సైతం బెట్టింగ్‌లకు వేదికలుగా మార్చుకుంటున్నారు. ఊరికి దూరంగా, నిర్మానుష్యంగా ఉన్న రహస్య ప్రదేశాల్లో ఇళ్లను అద్దెకు తీసుకొని అందులో టీవీతో పాటు మద్యం, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నారు. ఒక్కోసారి హోటళ్లను కేంద్రంగా చేసుకొని వ్యవహారాలు నడిపిస్తున్నారు. ల్యాప్‌టాప్‌లు, ఫోన్లద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. యువకులు, విద్యార్థులను ఆకర్శిస్తున్నారు. వారిలో లేనిపోని ఆశలు రేకెత్తించి పెద్దఎత్తున బెట్టింగ్‌లు కట్టేట్టు ప్రోత్సహిస్తున్నారు. బెట్టింగ్‌లు కట్టడానికి ముందు గతంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లు, ఏ ఆటగాడు ఎన్ని పరుగులు.. ఎన్ని వికెట్లు తీసింది.. ప్రస్తుత ఐపీఎల్‌లో ఏ క్రికెటర్ ఎలా ఆడే అవకాశం ఉంది.. ఎన్ని రన్‌లు, వికెట్లు తీయగలడో బేరీజులు వేసి యువతను ఊరిస్తున్నారు. బెట్టింగ్‌లు కడితే వచ్చే సొమ్ము గురించి అరచేతిలో స్వర్గం చేపిస్తున్నారు. ఇదంతా నిజమేనని నమ్మి అమాయకులు బెట్టింగ్‌లు కట్టి లక్షల రూపాయలు నష్టపోతున్నారు. గెలిచిన వారు కొందరైతే ఓడిపోయి సర్వం కోల్పోయినవారు వేలల్లో ఉంటున్నారు. ఓడిపోయిన తర్వాత కోల్పోయింది ఎంతో తెలుసుకొని నైరాశ్యంతో చివరకు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉమ్మడి జిల్లాలో అనేకం జరిగాయి. వీరిలో చాలా మంది అప్పుల బాధ తట్టుకోలేక, లేక ఇతరత్రా కారణాల వల్ల బలవన్మరణాలకు పాల్పడినట్టు మాత్రమే పోలీసు రికార్డుల్లో నమోదు అవుతున్నాయి కానీ, లోతుగా వెళితే వాటిలో ఎక్కువగా బెట్టింగ్ దందా వల్లనే అనే విషయం స్పష్టమవుతోంది.

ఎల్లలు దాటి బుకింగ్

ఉమ్మడి జిల్లాకు చెందిన బుకీల్లో కొందరు స్థానికంగా ఉండి బెట్టింగ్‌లు సాగిస్తుండగా మరికొందరు హైదరాబాద్, కర్నాటక, చెన్నై తదితర నగరాల్లో ఉంటూ స్థానికంగా చక్రం తిప్పుతున్నారు. తెలంగాణనే కాకుండా ఏపీ, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక తదితర రాష్ట్రాలకు చెందిన నిర్వాహకులు కూడా ఇక్కడ ఏజెంట్లను నియమించుకొని యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. పట్టణ, మండల కేంద్రాల్లో ఏజెంట్లను నియమించుకొని వారి ద్వారా దందా సాగిస్తున్నారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లు గతంలో నగరాలకే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకింది. బుకీలు స్థానింగా ఉండే ఏజెంట్ల సాయంతో బెట్టింగ్ చేసే వారిని గుర్తించి వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. సహకరించిన ఏజెంట్లకు కమీషన్ల రూపంలో భారీగా ముట్టజెప్పుతున్నారు. గతంలో క్రికెట్ బెట్టింగ్‌లలో డబ్బులు పోగొట్టుకున్న చాలా మంది సబ్ ఏజెంట్లుగా మారుతున్నారు. ఇందులో విద్యార్థులు, యువకులు, చిరుద్యోగులు, ఐటీ నిపుణులు ఉంటున్నారు. సామాన్యులు చిరువ్యాపారులు కూడా బెట్టింగ్‌లతో నష్టపోతున్నారు. చేతిలో స్మార్ట్‌ఫోన్ అందుబాటులో ఉండడం, వెబ్‌సైట్‌లు, యాప్‌ల ద్వారా సులభంగా ఆడే సదుపాయం ఉండడంతో ఎక్కువ మంది దీనికి ఆకర్శితులవుతున్నారు. సరదాగా బెట్టింగ్ కాయడం మొదలుపెట్టి చివరకు వ్యవసనపరులుగా మారుతున్నారు. పెట్టిన డబ్బుతో పోలిస్తే ఎక్కువ డబ్బు తిరిగి వస్తుండడం ఇందుకు కారణం. రెండు మూడుసార్లు ఇలాగే ఎక్కువ డబ్బు వచ్చినా ఆ తర్వాత ఆశతో మరింత పెట్టి భారీగా నష్టపోతున్నారు.

పలు రకాలుగా బెట్టింగ్

బెట్టింగ్ అనేక మార్గాల్లో సాగుతుంటుంది. బంతి బంతికి, ఓవర్ ఓవర్‌కు, మ్యాచ్ మ్యాచ్‌కు.. ఇలా పలు మార్గాల్లో నిర్వహిస్తారు. మ్యాచ్ టాస్ వేసిన మొదలు బంతి బంతికి పందెం సాగుతుంది. గతంలో క్రికెట్ బెట్టింగ్ గెలుపోటములపై ఎక్కువగా నడిచేది. కానీ ప్రస్తుతం ఆటలో టాస్ నుంచి మొదలు కొని బంతి బంతికి ఒకే రేటు నిర్ణయిస్తున్నారు. ఈ బంతి బౌండరీ దాటుతుందని, సిక్సర్ కొడతాడని, ఫలానా ఆటగాడు ఇంత స్కోర్ చేస్తాడని, బౌలర్ వికెట్ తీస్తాడని ఇలా రకరకాలుగా పందేలు కాస్తుంటారు. టీవీ ముందు కూర్చొని బంతి బంతికి బెట్టింగ్ కాస్తూ రేటింగ్ ముందే నిర్ణయిస్తుంటారు. చెప్పినట్లు జరిగితే పందెం కట్టిన వ్యక్తికి మూడు రెట్లు అదనంగా డబ్బు వస్తుంది. ఐపీఎల్ మ్యాచ్‌లో బెట్టింగ్‌లు రకరకాలుగా జరుగుతాయి. కొంత మంది గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్‌లకు పాల్పడుతుంటారు. మరికొంత మంది మధ్యవర్తి సాయంతో బెట్టింగ్‌లు నిర్వహిస్తుంటారు. మ్యాచ్ అయిపోయిన తర్వాత బెట్టింగ్‌లలో ఎవరికి ఎవరు ఎంత ఇవ్వాలో చివరికి లెక్కచూసుకుంటారు. ఉమ్మడి జిల్లాలో ప్రతీ ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్‌లు రూ.కోట్లలో సాగుతోంది.


ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ కోసం నగరంలోని ఓ బార్‌లో ఏర్పాటు చేసిన స్ర్కీన్

బెట్టింగ్‌లకు ఎంతో మంది బలి


- 2023 ఏప్రిల్ 11న వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నగర శివార్ల గుట్టుగా క్రికెట్ బెట్టింగ్స్ పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్టు చేశారు. బెట్టింగ్‌లు జరుగుతున్న స్థావరంపై మెరుపుదాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.
- కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారానికి చెందిన ఆటోడ్రైవర్ రాజేందర్ ఇంటిపై దాడి చేసి క్రికెట్ బెట్టింగ్ వ్యవహారానికి చెక్ పెట్టారు. డైమండ్ ఎక్స్ సీహెచ్ 9 పోర్టల్ అండ్ స్ప్రింటర్స్ బుక్‌లో బెట్టింగ్ కాసిన రూ.68వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రాజేందర్‌తో పాటు ఓ సివిల్ కాంట్రాక్టర్‌ను, హనుమకొండ వాజీపేయి కాలనీకి చెందిన మరొకరిని అరెస్టు చేశారు.
- ఆత్మకూరు మండలం ఊరుగొండలో నాగరాజు అనే యువకుడు బెట్టింగ్‌లో డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగించే నాగరాజు స్నేహితులతో కలిసి బెట్టింగ్ పెట్టి అంతా పోగొట్టుకోవడంతో బయట అప్పులు చేశాడు. చేసిన అప్పు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
- ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లికి చెందిన రామక్రిష్టారెడ్డి బెట్టింగ్‌లో లక్షల రూపాయలు పొగొట్టుకొని చివరికు బలవన్మరణానిక పాల్పడ్డాడు.
- నర్సంపేటకు చెందిన ప్రశాంత్ బెట్టింగ్‌లో రూ.2లక్షలకుపైగా పొగొట్టుకొని చివరకు ఆత్మహత్య చేసుకున్నాడు.
- రఘునాథపల్లికి చెందిన రైల్వే ఉద్యోగి రాజు కూడా బెట్టింగ్‌లో పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

కఠిన చర్యలతోనే బ్రేక్

క్రికెట్ బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సారి అరెస్టయినా జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ బెట్టింగ్ పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల వారు రెచ్చిపోతున్నారు. ఇటువంటి వారిపై రౌడీషీట్లు తెరవాలని ప్రజలు కోరుతున్నారు. పాత ముఠాలపై నిఘా పెంచాలని, పందేలు నిర్వహించేవారిని వ్యవస్థీకృత నేరస్తులుగా పరిగణించి వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దొంగలుగా మారి..

బెట్టింగ్ వల్ల కొంతమంది ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటుంటే మరికొంత మంది సబ్ ఏజెంట్లుగా అవతారమెత్తుతున్నారు. ఇంకొందరు దొంగతనాలకు పాల్పడుతున్నారు. రాయపర్తికి చెందిన ధర్మరాజు క్రికెట్ బెట్టింగ్‌లో నష్టపోయి 17 దొంగతనాలకు పాల్పడ్డాడు. పోలీసు అరెస్టు చేసి జైలుకు పంపారు. రెండేళ్ల కిందట వరంగల్ నగరానికి చెందిన ఏడుగురు యువకులు బెట్టింగ్‌లో నష్టపోయి దొంగతనాలు చేస్తూ పోలీసులుకు చిక్కారు. మహబూబాబాద్‌కు చెందిన సునిల్ కూడా ఇలాగే చోరీలకు పాల్పడి కటకటాలపాలయ్యాడు. హనుమకొండ గోపాల్‌పూర్‌కు చెందిన మాడిశెట్టి ప్రసాద్ రెండు రాష్ట్రాల బుకీగా అవతారమెత్తి జైలు పాలయ్యాడు. బయటకు వచ్చిన తర్వాత మళ్లీ బెట్టింగ్‌లు నిర్వహిస్తూ మళ్లీ పోలీసులకు చిక్కాడు. తర్వాత వరం గల్‌కు మకాం మార్చి బెట్టింగ్‌లకు పాల్పడగా ఆయన చేతుల్లో మోసపోయినవారు చేసిన ఫిర్యాదు మేర కు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి రూ.2.70 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆయన మళ్లీ అదే బాటలో నడిచి అరెస్టు కాగా, ఈసారి ప్రసాద్ నుంచి మరో రూ.52లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

ములుగు
సోమవారం 24 మార్చి 2025

మళ్లీ అదే దందా!

- జోరుగా మూగజీవాల రవాణా
- ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు
- రెండు నెలల్లో 10 కేసులు
- 169 పశువులను రక్షించి, 26 మంది అరెస్టు

ఏటూరునాగారం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మూగజీవాల అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతకాలంగా నిలిచిపోయిన ఈ దందా మళ్లీ ఊపందుకుంది. భద్రాది కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు మండలాల మీదుగా హైదరాబాద్‌లోని కబేళాలకు ప్రతి రోజూ అర్ధ రాత్రి వేళల్లో మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుస్తోంది.

పోలీసులు ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో అక్రమార్కులు కొత్త మార్గాలను ఎంచుకుంటూరవాణాను జోరుగా కొనసాగిస్తున్నారు. ఇటీవల పలు చోట్ల పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా భారీ స్థాయిలో మూగజీవాలను తరలిస్తున్న వాహనాలు పట్టుబడ్డాయి. ఈ నేపథ్యంలో అక్రమ రవాణాదారులు కొత్త మార్గాలను ఎందుకుంటున్నారు.

వరుసగా ఘటనలు..

ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ఏటూరునాగారం, వెంకటాపురం మండలాల పరిధిలో అనేకసార్లు మూగజీవాలను అక్రమంగా తరలిస్తూ నిందితులు ఏటూరునాగారం పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో వాహనాలను పట్టుకున్న ఘటనల్లో అనేక కేసులు నమోదు కూడా అయ్యాయి. ఫిబ్రవరి 3న నిబంధనలను ఉల్లంఘిస్తూ మూగజీవాలను వాహనంలో ఏటూరునాగారం నుంచి హనుమకొండ వైపు తరలిస్తుండగా, ఏటూరునాగారం అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. అంతేకాకుండా అదే నెల 8న అటవీ శాఖ చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వాహనంలో పశువులు పట్టుబడ్డాయి. విషయం తెనుకున్న ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ వెంటనే తన సిబ్బందితో కలిసి ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. వాహనంలోని 25 పశువులను భూపాలపల్లి జిల్లాలోని గోశాలకు తరలించారు. అదేవిధంగా మార్చి 2న రెండు భారీ కంటైనర్లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి ఏటూరునాగారం మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా పశువులు తరలిస్తున్న రెండు కంటైనర్లు, ఇక డీసీఎం వాహనాన్ని పట్టుకున్నారు.


పోలీసులు సీజ్ చేసిన కంటైనర్లు (ఇన్‌సెట్‌లో) స్వాధీనం చేసుకున్న పశువులు (ఫైల్)

అందులోని 65 మూగజీవాలను తరలిస్తుండగా ఏటూరునాగారం ఎస్సై తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. పశువులను కిక్కిరిసి ఒకదానిపై ఒకటి కట్టేయండంతో కంటైనర్‌లో ఉన్న 65 పశువులలో మూడు అందులోనే మృతి చెందాయి. మిగతా వాటిని భూపాలపల్లి జిల్లాలోని రాంపూర్ గోశాలకు తరలించి కేసు నమోదు చేశారు. ఇదే నెల 3న వాహనంలో చర్ల వైపు నుంచి 11 పశువులను(ఎద్దులను) ఒక దానిపై ఒకటి కట్టివేసి ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్న వాహనాన్ని ఎస్సై తాజుద్దీన్ పట్టుకొని కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఈనెల 5న వెంక టాపురంలో నాలుగు వాహనాల్లో 42 పశువులను అక్రమంగా తరలిస్తున్న 8 మందిని అరెస్టు చేశారు. వాహనాలను సీజ్ చేసి పోలీ సులు కేసు నమోదు చేశారు.

పశువుల అక్రమ రవాణాపై దృష్టి పెట్టాం

ములుగు ఎస్పీ శబరీశ్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాం. 2024 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పశువుల అక్రమ రవాణాపై అనేక కేసులు నమోదు చేశాము. 2024లో అక్రమంగా తరలిస్తున్న పశువులను గుర్తించి 10 కేసు నమోదు చేసి, అందులో 162 పశువులను రక్షించి గోశాలకు తరలించాం. మొత్తం 42 మంది నేరస్తులను అరెస్టు చేశాము. తాజాగా, 2025 జనవరి 1 నుంచి ఇప్పటి వరకు 10 కేసులు నమోదు చేసి 169 పశువులను రక్షించి, 26 మందిని అరెస్టు చేశాం. పశువులను అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.



- శివం ఉపాధ్యాయ, ఏఎస్పీ ఏటూరునాగారం

రామప్పను సందర్శించిన ప్రొఫెసర్లు


రామప్ప ఆలయం ఆవరణలో ప్రొఫెసర్లు

వెంకటాపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామప్ప దేవాలయాన్ని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు ఆదివారం సందర్శించారు. రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని అర్చకులు ఉమాశంకర్, హరీశ్‌శర్మ నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ శిల్పకళా సంపదను వీక్షించారు. వరంగల్‌లో కాకతీయుల పరిపాలన అద్భుతమని, గొలుసుకట్టు చెరువులు, వారు నిర్మించిన దేవాలయాలు తరతరాలుగా చరిత్రలో నిలిచిపోయేవిధంగా ఉన్నాయని అన్నారు. దేవాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలో కొంత విఫలమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో అభివృద్ధికి నిధులు కేటాయించి ప్రాముఖ్యమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని కోరారు. ఆలయాన్ని సందర్శించిన వారిలో తెలంగాణకు చెందిన ప్రొఫెసర్ సంకినేని వెంకట్, గోవాకు చెందిన ప్రొఫెసర్ ప్రకాశ్ దేశాయ్, తమిళనాడు ప్రొఫెసర్ లక్ష్మణ్, కేరళ ప్రొఫెసర్ జోష్‌జార్జి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ అంజిరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాసులు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ, యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అంకిళ్ల శంకర్, కలిపిండి వినోద్, చేరాల శివప్రసాద్, అట్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాలను విజయవంతం చేయండి

ములుగు కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాస్థాయిలో ఏటూరునాగారంలో ఈనెల 25వతేదీన నిర్వహించే యువజనోత్సవన పోటీలను విజయవంతం చేయాలని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పద్య రచన యువ రచయిత పోటీ, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ కాంపిటీషన్, ప్రకటనా పోటీలు, ఫోక్ డ్యాన్స్ సింగిల్, ఫోక్‌డ్యాన్స్ గ్రూప్, సైన్స్‌మేళా సింగిల్, సైన్స్‌మేళా గ్రూప్ విభాగాల్లో పోటీలో ఉంటాయని, పూర్తి వివరాకలు 9908069496 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో మరింత భద్రత

గోవిందరావుపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాలు ఏర్పాటుతో భద్రత మరింత మెరుగుపడుతుందని, నేరాల నియంత్రణలో అవి కీలకపాత్ర పోషిస్తాయని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని పస్రాలోని చౌరస్తాలో గల తెలంగాణ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఉండడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు ఉపయోగపడతాయని అన్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు, యువత భద్రతను పెంపొందించేదిశగా భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వ్యాపారులు అశోక్, సదానందం, శ్రవణ్, సురేష్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలి

ములుగు కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలని డెమోక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జక్కుల శరత్‌కుమార్ అన్నారు. ములుగులో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో అడుగుపెట్టి దేశ ప్రజలు బానిస సంకెళ్ల విముక్తి కోసం ఉరికంబాన్ని ముద్దాడిన వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లని, విద్యార్థులు వారి ఆశయాల బాటలో నడుస్తూ సమస్యలపై ఉద్యమించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి : కాంగ్రెస్

ములుగు కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డీసీసీ ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లకుండా, ప్రజాస్వామ్య విలువలు పట్టించుకోకుండా ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం సరికాదని విమర్శించారు. మహిళల పట్ల గౌరవంలేని వ్యక్తికి రాజకీయాల్లో, అసెంబ్లీలో ఉండే హక్కు లేదని దుయ్యబట్టారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

గోవిందరావుపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుంపెలిగూడెం, గోవిందరావుపేట, పస్రా, బుస్సాపూర్, లక్నవరం, చల్వాయి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆదివారం మండలకేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరు అయ్యాయని, వాటిని అందజేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసూల్ సీతారాంనాయక్, నాయకులు జెట్టి సోమయ్య, కణతల నాగేందర్‌రావు, జంపాల ప్రభాకర్, జంపాల చంద్రశేఖర్, మద్దాల నాగమణి, సూదిరెడ్డి జయమ్మ, భూక్య రాజు, రామచంద్రపు వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు, బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో తొమ్మిది మందికి రూ. 3 లక్షల 17 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, కన్నాయిగూడెం మాజీ జడ్పీటీసీ గాంధీ, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లాయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నలుగురి అరెస్టు

టేకుమట్ల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూర్నపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో నలుగురిని పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిట్యాల సీఐ మల్లేష్ ఈమేరకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఫిబ్రవరి 13న భూర్నపల్లి గ్రామానికి చెందిన కొండ మొగిలి ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితుడు మొగిలి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో దర్యాప్తు చేశారు. ఈ నెల 22న ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి పరిగెత్తారు. దీంతో పోలీసుల'తు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారు పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన జట్టాట్ పవన్, సూర అరవింద్, ఇనగంటి లోకేష్, తాండ్ర గోవర్ధన్‌గా గుర్తించారు. ఈ నలుగురు వ్యక్తులు జలసాలకు అలవాటు పడి గ్రామంలో అప్పులు చేసి వాటిని కట్టేందుకు చెడుమార్గాన్ని అనుసరిస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరిన టేకుమట్ల మండలంలోని ఏంపేడు, వెల్లంపల్లి, భూర్నపల్లి గ్రామాలలో తిరిగి భూర్నపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న మొగిలి ఇంట్లోకి చొరబడి బీరువాను ధ్వంసం చేసి రూ.3 లక్షల 50వేల నగదు, ఏడు తులాల బంగారం దొంగిలించారు. ఆ సొమ్మును అమ్మేందుకు పరకాల పట్టణానికి వెళ్లే క్రమంలో పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుల నుంచి ఐదు తులాల బంగారం, రెండు తులాల బంగారానికి సంబంధించిన ముత్తూట్ ఫైనాన్స్ రశీదు, రూ.90 వేల నగదును రికవరీ చేసిటనట్లు సీఐ తెలిపారు. ఈ కేసును ఛేదించిన చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, ఏఎస్ఐ అమరేందర్‌రెడ్డి, పీసీలు రంజిత్, మహేందర్, వెంకటేష్, ప్రశాంత్, రామకృష్ణలను భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అభినందించారు.

ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్ విందు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

భూపాలపల్లిటౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆత్మీయతకు, మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. దావత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని స్థానిక ముస్లింలు భారత్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లింలు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయండి

ములుగు కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో ఈనెల 26వతేదీన జేపీఎల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని సభ్యులు కిరణ్‌కుమార్, సందీప్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు జట్టుకు సంబంధించిన క్రికెట్‌కిట్టు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

యువకుడిని బంధించి.. చితకబాది

అమ్మాయికి ఉద్యోగం చూపించినందుకు ఘాతుకం

వరంగల్ క్రైం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ముస్లిం యువతి ప్రాధేయపడటంతో ఉపాధి కల్పించేందుకు ముందుకొచ్చిన సాయిచరణ్ అనే యువకుడు ముస్లిం యువకుల చేతుల్లో చావు దెబ్బలు తిన్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హనుమకొండ ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. ములుగు జిల్లా నర్సాపూర్‌కు చెందిన కొండం సాయిచరణ్ ప్రస్తుతం న్యూశాయంపేటలో ఉంటూ డామినోస్ పిజ్జా డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. ఓ వాహన షోరూమ్‌లో పనిచేసే తన అక్కకు సహ ఉద్యోగి అయిన వరంగల్ జాన్‌పీరీలకు చెందిన నస్రీన్‌కు అక్కడ ఇచ్చే వేతనం సరిపడకపోవడంతో వేరే దగ్గర ఏదైనా ఉద్యోగం ఉంటే చూడమని సాయిచరణ్‌ను ప్రాధేయపడింది. దీంతో హనుమకొండ చౌరస్తాలోని ఓ కన్సల్టెన్సీలో ఉద్యోగం ఉందని చెప్పగా శనివారం మధ్యాహ్నం 2.30 ప్రాంతంలో యువతి అక్కడికి వెళ్లింది. ఇద్దరు కలిసి రోడ్డుపై మాట్లాడుతుండగా అజీమ్ అనే ముస్లిం యువకుడు చూసి ఇద్దరిని వీడియోలు తీశాడు. అనంతరం సాయిచరణ్‌ను ద్విచక్రవాహనంపై అలంకార్ జంక్షన్‌కు బలవంతంగా తీసుకెళ్లాడు. అక్కడ ఇర్షాద్, ముజ్జు, మరో వ్యక్తి కలిసి సాయిచరణ్‌పై దాడి చేసి అక్కడి నుంచి జాన్‌పీరీలోని యువతి ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ బాధిత యువకుడి ప్యాంటుకు ఉన్న బెల్టు తీసి చితకబాదారు. అక్కడి నుంచి మండి బజార్‌కు తీసుకొచ్చి గ్రీన్‌బావర్చీ హోటల్ వెనుకాల ఉన్న పురాతన భవనంలో బంధించారు. అక్కడ మరికొంత మంది యువకులు వచ్చి కర్రలతో బాదారు. ఆ తర్వాత ఎంజీఎం దగ్గర సాయంత్రం 7.30 ప్రాంతంలో వదిలివెళ్లిపోగా స్థానికుల సహాయంతో హనుమకొండ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశాడు. దీంతో ఎం.డి. అజీమ్, షేక్ అఫ్సర్, ఎం.డి. ఇర్షాద్, ముజ్జు, షహబాజ్, మహమ్మద్, ఫయాజ్, సెహల్‌తోపాటు మరికొంత మందిపై కేసు నమోదు చేసి ఆరుగురిని రిమాండ్‌కు తరలించి నట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య


నరసింహ (ఫైల్)

చిట్యాల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్య సమస్యలు భరించలేక ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లక్ష్మీపురం తండాలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్య నరసింహ (55) కొన్నేళ్లుగా క్షయవ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో కొద్ది రోజులుగా దిగాలు ఉంటున్నాడు. శనివారం రాత్రి ఇంట్లో నిద్రించిన నరసింహ తెల్లవారిజామున కనిపించకపోవడంతో భార్య విమల బయటకు వచ్చి చూసింది. ఇంటి ముందున్న చెట్టుకు నరసింహ ఉరేసుకొని కనిపించాడు. విమల కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు రాగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ ఏర్పాటు

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో ఉద్యోగుల హాజరుకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉద్యోగుల్లో చాలా మంది సమయపాలన పాటించడం లేదని విమర్శలు వస్తున్న నేపథ్యంలో కలెక్టర్ రాహుల్ శర్మ ఈ మేరకు చర్యలు చేపట్టారు. సోమవారం నుంచి ఈ బయోమెట్రిక్ విధానం అమల్లోకి వస్తుంది. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవన సమూదాయంలో 40కుపైగా ప్రభుత్వ శాఖల కార్యాలయాలు కొలువుదీరాయి. వీటిలో సుమారు 350 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. చాలా కార్యాలయాల్లో ఉద్యోగులు సమయపాలన పాటించకపోగా, విధులకు సరిగా హాజరుకావడం లేదని కలెక్టర్ దృష్టికి వచ్చింది. నిబద్ధతతో పనిచేయాలని, విధులకు సరిగా హాజరుకావాలని తరచూ సమావేశాల్లో కలెక్టర్ చెబుతున్నా పలువురు ఉద్యోగులు పెడచెవిన పెడుతుండటంతో ఈ చర్యలకు ఉపక్రమించారు. సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో ఆరు బయోమెట్రిక్ యంత్రాలను ఇన్‌స్టాల్ చేశారు.

మాంతమ్మ బోనాలు

మహాముత్తారం, మార్చి23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యామన్‌పల్లిలో ఆదివారం ముదిరాజ్‌ల కుల దైవమైన మాంతమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి సంవత్సరం ఉగాది పండుగకు ముందు ఈ బోనాల జాతరను నిర్వహించడం ఆనవాయితీ. మాంతమ్మకు పట్నాలు వేసి బోనాలతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి దేవతకు నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం భక్తులు మొక్కులు చెల్లిస్తారు.

ఈ కార్యక్రమంలో కుల పెద్దలు జాడి దుర్గయ్య, అట్టెం సారయ్య, ఎంకయ్యలతో పాటు ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

హేమాచల క్షేత్రంలో భక్తుల సందడి

మంగపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) మండలంలోని మల్లూరు హేమాచలకొండలపై వెలిసియున్న ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహ స్వామిని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. కొండపైకి చేరుకొని చింతామణి జలదారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామి, పంచముఖాంజనేయస్వామి, వేణుగోపాలస్వామి, రమ సత్యనారాయణస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపై కొలువుదీరిన లక్ష్మీనర సింహస్వామిని, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామివారి మూలవిరాట్టుకు ప్రధానార్చకుడు ముక్కమల్ల రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు పవన్‌కుమారాచార్యులు, ఈశ్వర్‌చంద్‌శర్మ, వెంకటనారాయణశర్మ, అనిపెద్ది మురళీకృష్ణశర్మ తిలా, తైలాభిషేకాలు చేసి భక్తులకు దైవ దర్శనాలు గావించారు.


భక్తులకు హారతిస్తున్న అర్చకుడు

నాయీ బ్రాహ్మణుల నిరసన

కార్పొరేట్ సెలూన్లు రద్దు చేయాలని డిమాండ్


భూపాలపల్లిలో నాయీ బ్రాహ్మణుల నిరసన

భూపాలపల్లిటౌన్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కార్పొరేట్ సెలూన్, పార్లర్లకు అను మతులు ఇవ్వద్దంటూ నాయీ బ్రాహ్మణులు ఆదివారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బిక్షపతి, ప్రధాన కార్య దర్శి రాజశేఖర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు కుల వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పుడు కార్పొరేట్ సెలూన్లు ఇష్టానుసారంగా వెలుస్తున్నాయని, దీంతో తమ బతుకులు రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రమేష్, నాయకులు సుధాకర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభకు భారీగా తరలిన శ్రేణులు

కాటారం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన భారత రాష్ట్ర సమితి రజతోత్సవ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశానికి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొనేందుకు మాజీ జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో వెంకటేశ్వర్‌రావు, మండల లక్ష్మారెడ్డి, శ్రీలక్ష్మిచౌదరి, సంతోష్, శ్రీనివాస్, శేఖర్, రమేష్, రవి, రాజయ్య, శంకర్, రాజు, శ్రావణ్, రాజబాపు తదితరులు ఉన్నారు.

కాళేశ్వరాలయం పాలక మండలి ఏర్పాటు ఎప్పుడు?

మహదేవపూర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి ఏర్పాటు ఎప్పుడు ? అనేది చర్చనీయాంశంగా మారింది. ఆశావహులు ఎదురుచూపులు చేస్తున్నారు. మే 15 నుంచి సరస్వతీ పుష్కరాలు జరుగనున్న నేపథ్యంలో ఈలోగా పాలక మండలి ఏర్పాటు జరిగితే అభివృద్ధి పనులు వేగవతమయ్యే అవకాశ ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భక్తులు, యాత్రికలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పాలకమండలి సౌకర్యాలను పర్యవేక్షించే అవకాశం ఉంటుందంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్నా పాలకమండలిని ఏర్పాటు చేయకపోవడంపై నైరాశ్యం నెలకొంది. చైర్మన్, డైరెక్టర్ల పదవి కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కొందరు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని తెలిసింది.

ఎస్సీ వర్గీకరణతో నేతకానీలకు తీరని అన్యాయం : ఈశ్వర్

వెంకటాపురం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతో నేతకాని కులస్థులకు తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాడి ఈశ్వర్ అన్నారు. మండలంలోని వాడగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరగగా ఆయన మాట్లాడారు. 2024-25లో కులగణన చేపట్టి కులాల వారీగా జనాభాను ప్రకటించకుండా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కొన్ని ఎస్సీ కులాలు ప్రస్తుతం తెలంగాణలో లేవని అన్నారు. ఏజెన్సీలో నేతకాని కులస్థులను ఎస్సీ జాబితా నుంచి తొలగించి ఏజెన్సీ నేతకాని పేరుతో ఎస్టీలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ జాతర

కాటారం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): గోదావరి నది ఒడ్డున అటవీ ప్రాంతంలో ఉట్లపల్లి పోచమ్మ జాతర జోరుగా సాగుతోంది. ఏడాదిలో కేవలం వేసవిలో ప్రతి గురువారం, ఆదివారం సాగే జాతరకు భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మండలంలోని గుండ్రాత్ పల్లి శివారులో అటవీప్రాంత సమీపంలో వెలసిన ఉట్లపల్లి పోచమ్మ జాతర ఆదివారం వైభవంగా జరిగింది. మండలంతో పాటు మంథని, చెన్నూరు, గోదావరి ఖని తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఉట్లపల్లికి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు రైతులు తాము పంటలు పండించిన సమయంలో మొక్కుకున్న రీతిలో పంట నుంచి తీసిన ధాన్యాన్ని తెచ్చి పోచమ్మకు సమర్పించుకున్నారు.


పోచమ్మ వద్ద భక్తుల మొక్కులు

'రాజీవ్ యువ వికాసం'లో మార్పులు చేయండి

గణపురం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పనకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో మార్పులు చేయాలని బీజే వైఎం కళాశాలల రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. చాలా మందికి తెల్లరేషన్ కార్డులు లేవన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకే కాకుండా ఓసీల్లో కూడా వెనకబడిన వారున్నారని, వారికి కూడా లబ్ధిచేకూర్చాలని అన్నారు.

ఆర్యవైశ్య కార్యవర్గం ఎన్నిక

మొగుళ్లపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా బెజుగం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి వీరన్న, కోశాధికారిగా బజ్జూరి వీరరాఘవులు, గౌరవ అధ్యక్షుడిగా గుండా భిక్షపతి, మండల యూత్ అధ్యక్షుడిగా పుల్లూరి సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి శ్రీరాం, కోశాధికారిగా దుగ్గిశెట్టి ప్రదీప్, కార్యదర్శిగా నారాయణమూర్తి ఎన్నికయ్యారు.